ChimataMusic.com

# లాలిజో లాలిజో.. ఊరుకో పాపాయి

**చిత్రం: ఇంద్రుడు చంద్రుడు(1989)**

**పాడినవారు: S P బాలు**

**గీతరచయిత: ??**

**సంగీతం: ఇళయరాజా**

---

**పల్లవి:**

మ్మ్ హు హు.. మ్మ్ హు హు

మ్మ్ హు హు.. మ్మ్ హు హు

లాలిజో లాలిజో.. ఊరుకో పాపాయి

పారిపోనీకుండా పట్టుకో నా చేయి..

లాలిజో లాలిజో ఊరుకో పాపాయి

పారిపోనీకుండా పట్టుకో నా చేయి..

తెలుసా ఈ ఊసు?? చెబుతా తల ఊచూ!!

కాపురం చేస్తున్న పావురం ఒకటుంది

ఆలినే కాదంది కాకినే కూడింది..

అంతలో ఏమైంది?? అడగవే పాపాయి

పారిపోనీకుండా పట్టుకో నా చేయి!!

మ్మ్ హుహు.. మ్మ్ హుహు

మ్మ్ హుహు.. మ్మ్ హుహు

**చరణం 1:**

మాయనే నమ్మింది.. బోయతో పోయింది
దెయ్యమే పూనిందో.. రాయిలా మారింది
వెళ్ళే పెడదారిలో.. ముళ్ళే పొడిచాకనే
తప్పిదం తెలిసింది ముప్పునే చూసింది
కన్నులే విప్పిందీ.. గండమే తప్పింది

ఇంటిలో చోటుందా? చెప్పవే పాపాయి
పారిపోనీకుండా పట్టుకో నా చేయి!!

మ్మ్ హుహు.. మ్మ్ హుహు
మ్మ్ హుహు.. మ్మ్ హుహు

**చరణం 2:**

పిల్లలు ఇల్లాలు ఎంతగా ఏడ్చారు..
గుండెలో ఇన్నాళ్ళు కొండలే మోసారు..

నేరం నాదైనా.. భారం మీపైన..
తండ్రినే నేనైనా దండమే పెడుతున్నా!!
తల్లిలా మన్నించు.. మెల్లగా దండించు
కాళిలా మారమ్మా.. కాలితో తన్నమ్మా
బుద్ధిలో లోపాలే.. దిద్దుకో నీవమ్మా!!

మ్మ్ హుహు.. మ్మ్ హుహు
మ్మ్ హుహు.. మ్మ్ హుహు

లాలిజో లాలిజో.. ఊరుకో పాపాయి
పారిపోనీకుండా పట్టుకో నా చేయి!!